# వాస్తవం
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా
డెయిలీ. కామ్
బుధవారం 02.09.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110



విలేకర్లు కావలెను

సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో
వెలువడుతున్న అశేష పాఠకాదరణ ఉన్న

వాస్తవం డెయిలీ.కామ్ డిజిటల్ పత్రిక ఉన్నది ఉన్నట్లుగా

janodaya జనోదయ

తెలుగు దినపత్రికలకు
విలేకర్లు కావలెను.



సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణారెడ్డి
సంపాదకత్వంలో

9618616110, 8074124190


## దేశంలో నెంబర్ వన్‌గా
# తెలంగాణ ఆర్టీసీ

**పేద ప్రజలకు ఆర్టీసీ లైఫ్ లైన్**
**ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తాం**
**ఆర్టీసీ కార్మికులకు 2 పీఆర్సీలు, 5 డిఏలు ఇచ్చాం**
**బస్ స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం**
**స్త్రీల కోరిక మేరకు రాత్రి వేళలో ఆర్టీసీ బస్సులు నడుపుతున్నాం**
**బస్ భవన్‌లో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**



**జనోదయ : హైదరాబాద్**

దేశంలోనే తెలంగాణ ఆర్టీసీని నెంబర్ వన్‌గా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చి 1000 రోజులు అవుతున్న సందర్భంగా రవాణా శాఖ, ఆర్టీసీ విజయాలు.. ప్రగతి.. పేరుతో మంగళవారం బస్ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మంత్రి మాట్లాడారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో మహా లక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించగా..ఇప్పటి వరకు 347.36 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు అని తెలిపారు. తద్వారా మహిళలు 12167 కోట్లు ఆదా చేసుకున్నారన్నారు.దేశంలోనే మొదటిసారిగా 600 బస్సులకు మహిళలను యజమానులను చేశామని,ప్రతి బస్సుకు 69,468 రూపాయలను ఈఎంఐల రూపంలో నెలకు 4 కోట్ల చొప్పున ఇప్పటి వరకు 29.31 కోట్లు చెల్లించామన్నారు.గతంలో ఆక్యుపెన్సి 67 శాతం ఉంటే ఇప్పుడు 89 శాతం పెరిగిందన్నారు.ఈవీ బస్సులు , నియామకాలు ,కొత్త బస్సులు ,సర్వీసు నుండి రిమూవ్ అయిన వారికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.2932 కొత్త బస్సులు కొనుగోలు చేశాం.. 1024 ఎలక్ట్రిక్ బస్సులు విజయవంతంగా నడుస్తుండగా.. హైదరాబాద్ నగరంలో మరో 2200 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్క బోతున్నాయి అని వివరించారు. 1424 కారుణ్య నియామకాలు చేపట్టాం అని తెలిపారు.పేద ప్రజలకు ఇండియన్ రైల్వే లాగ ఆర్టీసీ లైఫ్ లైన్ అని అన్నారు.తార్నాక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను అభివృద్ధి చేశామని, ఆర్టీసీ కార్మికులకు రెండు పీఆర్సీలు, పెండింగ్ లేకుండా 5 డీఏలు ఇచ్చా

(మిగతా 2లో..)

# నాన్చుడా? తేల్చుడా?



## ఢిల్లీకి చేరిన కొండా పంచాయితీ

**అధిష్ఠానం పిలుపుతో ఢిల్లీకి కొండా సురేఖ**
**సంప్రదింపులు ప్రారంభించిన కేసీ వేణుగోపాల్**
**మొదట సీఎం రేవంత్‌తో గంటపాటు చర్చలు**
**నేడు మీనాక్షి, మహేశ్‌లతో భేటీ**
**హస్తినకు క్యూ కట్టిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు**



కొండా సురేఖతో మంత్రిపదవికి రాజీనామా చేయించడానికే కాంగ్రెస్ అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. పార్టీలో ఆమె భవిష్యత్తుకు భరోసా ఇచ్చి రాజీనామా చేయించాలన్న ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు చెబుతున్నారు. అయితే అధిష్ఠానం రాజీనామాను ప్రతిపాదిస్తే దానికి కొండా సురేఖ అంగీకరిస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. అమెరికా పర్యటన నుంచి తిరిగి వచ్చిన కేసీ వేణుగోపాల్ పార్టీ తెలంగాణ వ్యవహారాలపై దృష్టి పెట్టారు.

11లో..

# పాలన చేతకాక భౌతిక దాడులే కాంగ్రెస్‌కు దిక్కా

**బి జే పీ కార్యాలయంపై దాడి కాంగ్రెస్ అసహనానికి పరాకాష్ట**

**తుమ్మల మురళీధర్ రెడ్డి**

**వాస్తవం : మోత్కూర్**

మోత్కూరు: మోత్కూరు మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ముష్పట్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి నలుపు రంగు పూయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ముష్పట్ల గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. సొంత పార్టీలో సొంత నాయకుల మధ్య పంచాయతీలు, అంతర్గత కుమ్ములాటలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బీజేపీ కార్యాలయంపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.తమ ఇంటి పంచాయతీలను తామే పరిష్కరించుకోవాల్సింది పోయి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు బీజేపీ కార్యాలయంపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అసహనానికి, అవివేకానికి పరాకాష్ట అని తుమ్మల మురళీధర్ రెడ్డి విమర్శించారు.ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్షంపై భౌతిక దాడులకు పాల్పడటం ప్రజా



స్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. దాడులతో బీజేపీని భయపెట్టలేరని, ప్రజా సమస్యలపై బీజేపీ చేస్తున్న పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపలేరని స్పష్టం చేశారు.బీజేపీ కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని గుర్తించి, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు గుదే. మధుసూదన్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు. జితేందర్ రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు భీమిడి తిరుమలరెడ్డి, ఇటికాల. పాండురంగాచారి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూపాలపల్లి నూతన డీఈఓగా ఎల్.లలిత



**వాస్తవం : భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా ఎల్.లలిత బాధ్యతలు స్వీకరించారు.అనంతరం మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించారు.

# నాంపల్లి సులోచన కుటుంబానికి 51 వేల రూపాయల ఆర్థిక సహాయం



**వాస్తవం : మాడుగులపల్లి**

మండల పరిధిలోని కల్వెలపాలెం గ్రామానికి చెందిన నాంపల్లి సులోచన గత కొద్దిరోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో పెట్రోల్ పోసుకొని చనిపోవడంతో ఆమె యొక్క ఆర్థిక ఇబ్బందులను గ్రామస్తులు దృష్టిలో ఉంచుకొని ఫోన్ పే మరియు గూగుల్ పే ల ద్వారా ఆ కుటుంబానికి గ్రామస్తులు వీలైనంత సహాయం చేసి 51 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ దాడి ప్రజాస్వామ్యంపై దాడి

**దాడులకు భయపడేది లేదు..**

**ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతాం**

**: కందుల సంధ్యారాణి**

**గాంధీభవన్ చిత్రపటానికి నల్ల రంగు వేసి నిరసనకు యత్నం....అడ్డుకున్న పోలీసులు**

**వాస్తవం : గోదావరిఖని**



తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడిని ఖండిస్తూ గోదావరిఖనిలో బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం..!తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, ఈరోజు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి గారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ భిన్నాభిప్రాయాలను చర్చలు, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా వ్యక్తం చేయాలి కానీ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడటం సరికాదని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడి ప్రజాస్వామ్య విలువలను అవమానించే చర్యగా ఆమె పేర్కొన్నారు.రాజకీయంగా బీజేపీని ఎదుర్కోలేకనే కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నాయని ఆమె ఆరోపించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో భాగంగా గాంధీభవన్ చిత్రపటానికి నల్ల రంగు వేసి నిరసన తెలిపేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకుని ఆ కార్యక్రమాన్ని నిలిపివేశారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సరికాదని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.బీజేపీ కార్యకర్తలు ఎలాంటి బెదిరింపులకు, దౌర్జన్యాలకు భయపడరని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం శాంతియుతంగా పోరాడుతూనే ఉంటారని కందుల సంధ్యారాణి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సులువ లక్ష్మీ నరసయ్య, మహిళా మోర్చా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చిలుక భారతి ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మచ్చ విశ్వాస్, జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య. అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్,లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ మరియు నాయకులు కోడూరు రమేష్, బియ్యాల మహేందర్, కొట్టే నరేష్, అందె రాజ్ కుమార్ చారి, జక్కుల ప్రవీణ్--పద్మ, ఎల్తూరి సరిత--రాజయ్య,నడిగొట్టు రాజేందర్, హనుమాన్ల వెంకటేష్, అంకరి భరత్, మాదరబోయిన రాకేష్, పెంద్యం సత్యనారాయణ బఎజక్కన బాలు మిడివెల్లి అంజి, తిగుట్ల నవీన్ బుంగ మహేష్ అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# దేశంలో నెంబర్ వన్‌గా తెలంగాణ ఆర్టీసీ

(మొదటి పేజీ తరువాయి)

మన్నారు.కార్మికుల కోరిక మేరకు యూనియన్ ఎన్నికలు జరుపుతున్నామని, తరువాత విలీనం ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఆర్టీసీలో విప్లవాత్మక మార్పులలో భాగంగా పీఎం డ్రైవ్ కింద హైదరాబాద్ లో ఈవీ బస్సులు నడుపుతున్నట్లుగా తెలిపారు. కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చి 1400 కోట్ల పన్ను మినహాయింపు ఇచ్చామన్నారు.బస్ స్టేషన్ లు ఆధునీకరిస్తున్నాం..పెద్దపల్లిఏటూరు నాగారం డిపోలు ఇచ్చామన్నారు.4538 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చాం..1000 డ్రైవర్, 743 శ్రామిక పోస్టుల నియామకాలు పూర్తయ్యాయి. వచ్చే నెలలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందివ్వడం జరుగుతుందనీ తెలిపారు.1500 కండక్టర్ నియామకాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందనీ,ఎక్కడ పొరపాటు జరగకుండా పారదర్శకంగా పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా నియామకాలు చేపట్టాం అని అన్నారు.రాత్రి బస్సులు నడుపుతుంటే మహిళలకు రక్షణ ఉంటుందని కోరారు.. కొన్ని రూట్ లలో హైదరాబాద్ లో నైట్ బస్సులు స్త్రీల కోసం నడుపుతున్నట్టుగా తెలిపారు. సమావేశంలో ఆర్టీసీ ఎండి, ఇడిలు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల అరెస్ట్



**వాస్తవం : మాడుగులపల్లి**

నల్గొండలో బిజెపి పార్టీ ఆఫీస్ పై మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిని కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన తీరుకు నిరసనగా నల్గొండ జిల్లా కేంద్రానికి ధర్నాకు వెళ్తున్న మాడుగులపల్లి మండలానికి చెందిన బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గద్దం వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నరసింహ,బిజెపి జిల్లా నాయకులు ఉయ్యాల నరసింహ గౌడ్,మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి,మండల అధ్యక్షులు పల్నాటి రామ్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్,అధ్యక్షులు రాచకొండ దశరథ,మండల సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు, మండల యువమోర్చా అధ్యక్షులు రాజవరపు గురుస్వామి, బూతు అధ్యక్షులు అలుగుబెల్లి శ్రీకాంత్ రెడ్డి, మండల నాయకులు కేశబోయిన సైదులు యాదవ్ తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు

**డీజేలకు మాత్రం అనుమతి లేదు**




**పటాన్‌చెరు, సెప్టెంబర్ 01(వాస్తవం):**

గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసుశాఖ కట్టుదిట్టమైన నిబంధనలు అమలు చేయనుంది. మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని పటాన్‌చెరు సీఐ రవీందర్ సూచించారు. రామచంద్రాపురం ఏసీపీ శ్రీనివాస్ సూచనల మేరకు పటాన్‌చెరులోని ముదిరాజ్ సంఘం భవన్‌లో మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.గతేడాది పరిధిలో 495 గణేష్ మండపాలు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠాపన, ఊరేగింపు, నిమజ్జనం సందర్భంగా పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.డీజేలు, అధిక శబ్ద పరికరాలకు అనుమతి లేదని సీఐ స్పష్టం చేశారు. నిబంధనల మేరకు పరిమిత శబ్దంతో ఒక్క స్పీకర్‌కు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. పటాన్‌చెరును డీజే రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిర్వాహకులు సహకరించాలని కోరారు. సెప్టెంబర్ 14 నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

# సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

**వాస్తవం : భూపాలపల్లి**

పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఐడీఓసీ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన, మహాధర్నా నిర్వహించారు. జిల్లా చైర్మన్ బూరుగు రవి కుమార్, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూరుగు రవికుమార్ మాట్లాడుతూ సీపీఎస్ విధానం ఉద్యోగుల భవిష్యత్ ఆర్థిక భద్రతకు నష్టం కలిగిస్తోందన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.రెండో వేతన సవరణ సంఘాన్ని 51 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, పెండింగ్ కరువు భత్యం, బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు.ప్రభుత్వం తమ డిమాండ్లపై చర్చించి పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



# డిగ్రీ కళాశాలలో కొత్తగా ఎం.కామ్ కోర్స్

**వాస్తవం : హుస్నాబాద్**



హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026 – 27 విద్యా సంవత్సరానికి గాను కొత్తగా ఎం. కామ్ కోర్సును ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.బీకాం కోర్సు పూర్తి చేసి టీజీ సీపీ గేట్ ఎగ్జామ్ క్వాలిఫై అయిన విద్యార్థినీ విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.హుస్నాబాద్ నుండి విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా దగ్గర్లోనే ఉన్నటువంటి స్థానిక కళాశాలలో పీజీ విభాగంలో ఎం.కామ్ కోర్సులో చేరి సమయాన్ని ఆదా చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాని, డాక్టర్ చంద్రమౌళిని 8897402310 నంబర్ లో గాని సంప్రదించాలన్నారు.

# జోరుగా బెల్ట్ షాపుల హవా.. చూసీచూడనట్టుగా ఎక్సైజ్ శాఖ

**వాస్తవం: గోదావరిఖని**

గోదావరిఖని పరిధిలో బెల్ట్ షాపుల నిర్వహణ జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న విమర్శలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయిప్రధాన రహదారులు నివాస ప్రాంతాల సమీపంలోనే మద్యం విక్రయాలు జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖకు సమాచారం ఉన్నప్పటికీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మద్యం విక్రయాలపై తనిఖీలు నిర్వహించి,నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## బీఆర్ఎస్ సమరభేరికి అనుమతి ఇవ్వాలని ఎస్పీని కోరిన గండ్ర



**వాస్తవం : భూపాలపల్లి**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమరభేరి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సమరభేరి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు గండ్ర తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సమరభేరి కార్యక్రమాలను శాంతియుతంగా,ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ అనుమతి, సహకారం అందించాలని ఎస్పీని కోరినట్లు గండ్ర తెలిపారు.

# విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్ పంపిణీ

**వాస్తవం : మనోహరాబాద్**

మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ నాగరాజు,పాలకవర్గ సభ్యులు మంగళవారం పాల్గొని విద్యార్థులకు యూనిఫామ్‌లు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు అందుతున్నాయని తెలిపారు.విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి,వారి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గసభ్యులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు..



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు

**అనుమతి లేని డ్రోన్లు, డీజే సౌండ్స్‌పై కఠిన చర్యలు**
**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో**
**సిటీ పోలీస్ యాక్ట్ అమలు**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**వాస్తవం : గోదావరిఖని**

సాధారణ పౌరులు ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మద్యం మత్తులో వీధులు రహదారులపై అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని,ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిషేధాజ్ఞలు విధించినట్లు పేర్కొన్నారు.ఈ నిషేధాజ్ఞలు 01-09-2026 నుండి 01-10-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డీజే సౌండ్స్,డ్రోన్లపై నిషేధాజ్ఞల పొడిగింపు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.చిన్నపిల్లలు వృద్ధులు రోగులు విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు అధిక శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధం విధించినట్లు తెలిపారు వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజలను సమీకరించేందుకు డీజే సౌండ్స్ వినియోగిస్తున్నట్లు గమనించామని పేర్కొన్నారుఅయితే కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు మైక్ సెట్ వినియోగానికి సంబంధించి నిర్దిష్ట మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు కూడా 01-09-2026 నుండి 01-10-2026 వరకు అమల్లో ఉంటాయని పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


వెయ్యి రోజుల ప్రజా పాలనలో భాగంగా

# నెలకంటి రాము ఆధ్వర్యంలో ర్యాలీ

**వాస్తవం : గోదావరిఖని**

గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి లక్ష్మీ నగర్ ఎఫ్ సి ఐ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము నాయక త్వంలో భారీ ఎత్తున 38వ డివిజన్ నాయకులు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్పొరేటర్ నెలకంటి రాము మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాప్రభుత్వం వెయ్యి రో జుల విజయవంతమైన పాలనను పూర్తి చేసు కుందన్నారు దశాబ్దం పాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన నిరంకుశ బీఆర్ ఎస్ పాలనకు గోరి కట్టి..... ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధి, కారంలోకి తీసుకొచ్చి నేటితో వెయ్యి రోజులు పూర్తయ్యాయి అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ నేతృత్వంలో



రామగుండం అభివృద్ధి పథంలో సాగుతున్న జనరంజక పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది అని అన్నారు వెయ్యి రోజుల ప్రజాపాలనలో సం క్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్య మివ్వడంతో పాటు సామాజి క న్యాయానికి పెద్దపీట వేసింది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది అన్నారు వచ్చే ఎన్నికల్లోను రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగే లా ప్రత్యేక ప్రణాళికతో సర్కారు పనిచేస్తోంది అని అన్నారు.

# అభివృద్ధి పథంలో రాష్ట్రం



**చర్ల : వాస్తవం**

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని కాంగ్రెస్ నేతలు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ౕ1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆదేశాలతో చర్ల మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించారు.ముఖ్య అతిథులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి పాల్గొని మాట్లాడారు. మహాలక్ష్మి, గృహజ్యోతి,ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా,ఆరోగ్యశ్రీ, ఉద్యోగ నియామకాలతో అన్ని వర్గాలకు మేలు జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

# పీడల నివారణకు రైతులకు అవగాహన

**వాస్తవం: చందుర్తి**

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో వరి,పత్తి, వంకాయ, టమాట పంటల్లో ప్రస్తుతం ఆశిస్తున్న చీడపీడలు, తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించేందుకు మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులతో పాటు శాస్త్రవేత్తల బృందం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించింది.ఈ పర్యటనలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ దుర్గరాజు,ఏ ఆర్ ఎస్ కరీంనగర్ పరిశోధనా స్థానం అధిపతి డాక్టర్ రామ్ ప్రసాద్, వేములవాడ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ సాయి కుమార్, శాస్త్రవేత్తలు డాక్టర్ రాజనీకాంత్, డాక్టర్ ఉషారాణి, విస్తరణ అధికారి ప్రవీణ్ పాల్గొని రైతులకు పలు ముఖ్య సూచనలు చేశారు.మన మండలం లో వరి ప్రధాన పంటగా ఉందని, ఈ ఏడాది సన్నరకాల వరి పంటల్లో కొన్ని తెగుళ్లు విస్తృతంగా వ్యాప్తి చెందుతున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. వరి ఆకులు ఎర్రబడటం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని, గత నెలలో కురిసిన అధిక వర్షాలు, మారిన వాతావరణ పరిస్థితులు, అధికంగా యూరియా వినియోగించడం వంటి కారణాలతో చీడపీడలు, తెగుళ్ల ఉధృతి పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.వర్షాల అనంతరం మారిన వాతావరణ ప






రిస్థితుల నేపథ్యంలో వరి పంటలో కాండం తొలుచు పురుగు (మొగి పురుగు), అగ్గి తెగులు, తాటాకు తెగులు ఆశించే అవకాశం ఉందని, రైతులు తమ పొలాలను నిత్యం పరిశీలిస్తూ, సమస్యను గుర్తించిన వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పొలంలో గాలి, సూర్యకాంతి ప్రసరణకు అనుకూలంగా పాయలు తీసుకోవాలని, మందు మొక్కల మొదళ్ల వరకు చేరేలా పిచికారీ చేయాలని సూచించారు.

## యూరియా బుకింగ్ యాప్‌తో రైతుల తిప్పలు

**వాస్తవం : మనోహరాబాద్**

యూరియా కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన బుకింగ్ యాప్ సక్రమంగా పనిచేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మనోహరాబాద్ మండల రైతులు వాపోతున్నారు. నెల రోజులుగా ప్రతిరోజూ యూరియా లారీలు వస్తున్నా




యని అధికారులు చెబుతున్నప్పటికీ,యాప్‌లో బుకింగ్ చేసుకునే సమయంలో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని రైతులుపేర్కొంటున్నారు. యాప్ లో సమీపంలోని ఎరువుల దుకాణాలు,స్టాక్ వివరాలు సరిగా కనిపించకపోవడంతో యూరియా పొందడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యాప్ ద్వారా బుకింగ్ చేసుకునే విధానం అందరికీ సులభంగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని,ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా సులభమైన విధానాన్ని అందుబాటులోకి తీసు కురావాలని కోరుతున్నారు.తెలంగాణలో యాప్ వినియోగంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు మీ-సేవ కేంద్రా ల ద్వారా యూరియా బుకింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వం ఇటీవల కల్పించింది..

# ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలంలోని అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో.కొత్త పించన్ విదానాన్ని రద్దు చేసి పాత పించన్ విదానాన్ని అమలు చేయాలని మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా మండలంలోని సనుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు పెన్షన్ బిక్ష కాదు అది ఉద్యోగి హక్కు అని తీర్పు ఇవ్వడం జరిగింది. సిపిఎస్ ను రద్దు చేస్తామని ప్రభుత్వాలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాతఅమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. కొత్త పించన్ విదానాన్ని రద్దు చేయకపోతే భవిష్యత్తులో మరింతగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.అదే విదంగా జీవో నెంబర్ 25ని సవరించాలని ఇటీవల విద్యాశాఖ ఇచ్చిన బాహ్య మూల్యాంకన విదానపు ఉత్తర్వులను తిరిగి వెనక్కి తీసుకోవాలని పి ఆర్ సి ప్రకటించాలని, పెండింగ్



లో ఉన్న 6 డిఏలను తక్షణమే విడుదల చేయాలని, హెల్త్ కార్డులను అన్ని కార్పోరేట్ హాస్పిటల్లో ఓపి సౌకర్యం, మూడు లక్షల పరిమితిని కాకుండా పది లక్షల వరకు పెంచాలని, కాంపిటెంట్ పాఠశాలలో తరగతి గదికి ఒక ఉపాధ్యాయుని ఇవ్వాలని,ఎఫ్ ఎల్ ఎన్ విజయవంతం చేయడానికి ప్రభుత్వం తగినంత ఉపాధ్యాయులు లేకపోతే విద్యా వాలంటీలను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిష్మ పాల్గొన్నారు.

కోటపల్లి మండలంలో మైక్రోఫైనాన్స్ సిబ్బంది వేధింపులకు

## గోమాస బాలరాజు ఆత్మహత్య ప్రయత్నం



**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

మైక్రో ఫైనాన్స్ సిబ్బంది వేధింపులు భరించలేక రొయ్యలపల్లి గ్రామానికి చెందిన గోమాస బాలరాజు అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నం.చెన్నూరులోని ఫ్యూషన్ అనే ఓ బ్యాంకుకు చెందిన సిబ్బంది కిస్తీ కట్టాలని వేధించిన కారణం గానే బాలరాజు తీవ్ర మనస్థాపం చెంది పురుగుల మందు సేవించినట్లుగా తెలిపిన కుటుంబసభ్యులు.ప్రస్తుతం చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాదితుడుబాలరాజు.

## వైఎస్సార్ వర్ధంతిని విజయవంతం చేయండి

### కాంగ్రెస్ శ్రేణులకు బండి శ్రీనివాస్ గౌడ్ పిలుపు

**వాస్తవం : మద్దూరు**

ధూల్మిట్ట మండల కేంద్రంలో సెప్టెంబర్ 2న ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. వైఎస్సార్ ప్రజాసేవ, పేదలు, రైతుల సంక్షేమం కోసం చేసిన కృషిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి సీనియర్ నాయకులు, గ్రామస్థాయి నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్,యువ కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు తరలిరావాలని కోరారు.



# పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా కలెక్టరేట్‌లో నిరసన

### సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి

### నల్ల బ్యాడ్జీలతో కలెక్టరేట్‌కు తరలివచ్చిన ఉద్యోగులు

**వాస్తవం : సిరిసిల్ల**






సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా మంగళ వారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో  జాయింట్ ఆక్షన్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓపీఎస్ ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1న నిర్వహించిన పెన్షన్ విద్రోహ దినం కార్యక్రమంలో భాగంగా భోజన విరామ సమయంలో కలెక్టరేట్ ప్రాంగణం వద్ద ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.జిల్లా జేఏసీ ఛైర్మన్ ఎలుసాని ప్రవీణ్ కుమార్, కన్వీనర్ సయ్యద్ జబీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొని సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. తాము కొత్తగా ఎలాంటి కోరికలు కోరడం లేదని, ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని మాత్రమే కోరుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు.6 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, రూ.10 వేల కోట్ల బకాయిలు, నూతన పీఆర్ సి, హెల్త్ కార్డులు తదితర సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 10న 'చలో హైదరాబాద్' కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు.కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన నిరసన అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ జి నగేష్‌కు ఉద్యోగ సంఘాల నాయకులు వినతి పత్రం సమర్పించి, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాలు,హెడ్‌మాస్టర్ల సంఘం,కలెక్టరేట్ ఉద్యోగుల సంఘం,పెన్షనర్ల సంఘం తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సమరశంఖం



**వాస్తవం : చెన్నూర్**

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, 420 మోసాలకు పాల్పడిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న 'సమరశంఖం' కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై క్యాతన్‌పల్లిలో చెన్నూరు నియోజకవర్గ నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు, చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నాయకులకు దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, బీఆర్ఎస్ శ్రేణులంతా ఐక్యంగా కదిలి సమరశంఖం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాల్క సుమన్ పిలుపునిచ్చారు.

### రేవూరి జన్మదిన వేడుకల్లో

## కాంగ్రెస్ శ్రేణుల సందడి

### ఆత్మకూరులో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



**వాస్తవం: ఆత్మకూరు, సెప్టెంబర్ 1:**

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలంధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ సర్పంచ్ మహేశ్వరి రాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ల కిరణ్ పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### చర్లలో గోండ్వానా సంక్షేమ పరిషత్

# 48 గంటల రిలే దీక్షలు ప్రారంభం

### ఆదివాసీ మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై

### కఠిన చట్టాలు తేవాలి - సొందే వీరయ్య

**చర్ల : వాస్తవం**



మండల కేంద్రంలోని కొమరం భీం విగ్రహం వద్ద గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో 48 గంటల రిలే దీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి.ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సొందే వీరయ్య ఈ దీక్షలను ప్రారంభించారు. ప్రారంభానికి ముందు ఉయక శిరీష మృతికి సంతాపంగా ఒక్క నిమిషం మౌనం పాటించి నివాళులర్పించారు.అనంతరం సొందే వీరయ్య మాట్లాడుతూ,ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ మహిళలనే లక్ష్యంగా చేసుకొని అత్యాచారాలు, మానభంగాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి దుర్మార్గులపై పాలక ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఆదివాసీ మహిళల వైపు కన్నెత్తి చూడకుండా కఠిన చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భద్రాచలం కేంద్రంగా రెండు దశాబ్దాలుగా ఆదివాసీలను చైతన్యం చేస్తూ ఉద్యమాలు చేసిన ఫలితంగానే ఎందరో ఆదివాసీ నిరుద్యోగులు జీవో నెంబర్ 3 ద్వారా ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. 1998 నుండి 2017, 2018 వరకు జీవో నెంబర్ 3 కేసు సుప్రీంకోర్టులో స్టే మీద కొనసాగిందన్నారు. ఏజెన్సీలో యువత ఉద్యమాలు చేయకపోతే భవిష్యత్తులో ఏజెన్సీ చట్టాలను నిర్వీర్యం చేసేందుకు గిరిజనేతరులు కుట్రలు పన్నుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మొదటి రోజు రిలే దీక్షకు మద్దతు తెలిపిన వారిలో ముమ్మినేని అరవింద్, ఎమ్మార్పీఎస్ నాయకులు సిహెచ్. రామ్మూర్తి, సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు బీరబోయిన శేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొంది లీలాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బీరబోయిన అరుణ,ఇరప అంజిబాబు,మండల అధ్యక్షులుకాయం శ్రీనివాసరావు,మండల కార్యదర్శి,డివిజన్ నాయకులుపాయం సన్యాసి,సున్నం అడ్వాన్స్,యాలం నరసింహారావు, ఆదివాసీ సీనియర్ నాయకులు బీరబోయిన నాగయ్య, శ్యామల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఏపూరి సోమన్న 'సిల్వర్ జూబ్లీ పాటల పోరాటం'

## సదస్సును విజయవంతం చేయాలి



**వాస్తవం : వరంగల్**

ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న ప్రస్థానం 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 12వ తేదీన హన్మకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయంలో "సిల్వర్ జూబ్లీ పాటల పోరాటం" పేరిట ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఏపూరి సోమన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నా పేరే ఏపూరి – పోరాటమే నా దారి" అని స్పష్టం చేశారు. తెలంగాణ సమాజంలో కవులకు, కళాకారులకు ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నించడానికి, వారి పక్షాన నిలబడి ఎదిరించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో యువత పెడదోవ పడుతూ మాదకద్రవ్యాల బారిన పడుతుండటంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యువతను మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచి, వారిలో చైతన్యం కల్పించి సరైన మార్గంలో నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో సామాజిక బాధ్యత, చైతన్యం పెంపొందించేందుకు పాటలు, కళారూపాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని చెప్పారు. అక్టోబర్ నెల నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేపట్టి యువతను జాగృతం చేసే చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తానని ఏపూరి సోమన్న వెల్లడించారు. కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# వృద్ధురాలిపై దాడి.. మూడు తులాల బంగారం అపహరణ

### కేకలు వేయడంతో పరారైన దుండగులు


**వాస్తవం : వేములవాడ**

తెల్లవారుజామున ఇంట్లోకి చొరబడిన గుర్తుతెలియని దుండగులు వృద్ధురాలిపై దాడి చేసి ఆమె మెడలోని మూడు తులాల బంగారు పుస్తెలతాడును అపహరించిన ఘటన వేములవాడ అర్బన్ ఆర్ అండ్ ఆర్ చింతల్‌ఠాణా గ్రామంలో మంగళవారం కలకలం రేపింది.గ్రామానికి చెందిన రోమాల మల్లవ్వ మంగళవారం ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో ఇంట్లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి అనంతరం ఆమెపై దాడి చేసి మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లారని, దుండగుల దాడితో భయాందోళనకు గురైన మల్లవ్వ గట్టిగా కేకలు వేయడంతో వారు అక్కడి నుంచి పరారైనట్లు బాధితురాలు తెలిపింది,స్థానికులు వెంటనే ఆమెను వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించగా దాడిలో మల్లవ్వ మెడకు తీవ్ర గాయాలై నోటి పళ్లు విరిగినట్లు వైద్యులు తెలిపారు, ప్రస్తుతం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.ఈఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు చింతల్‌ఠాణా గ్రామానికి చేరుకుని బాధితురాలి నుంచి వివరాలు సేకరించారు. దుండగుల ఆచూకీ కోసం పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసినట్లు సమాచారం.



# ఐఏఎఫ్‌లో నారీ 'శక్తి'

### తొలి మహిళా ఎయిర్ వైస్ మార్షల్‌గా శక్తి శర్మ



**న్యూఢిల్లీ:** భారత సాయుధ దళాల నాన్ మెడికల్ విభాగం నుంచి ఎయిర్ వైస్ మార్షల్ ర్యాంకును సాధించిన తొలి మహిళా అధికారిగా ఎయిర్ వైస్ మార్షల్ శక్తి శర్మ సరికొత్త చరిత్ర సృష్టించారు. ఆమె ఎయిర్ హెడ్ క్వార్టర్స్‌లో అసిస్టెం ట్ చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్ (ఎడ్యుకేషన్)గా బాధ్యతలు స్వీకరించారు. 1994 జూన్ 18న ఈ విభాగంలో చేరిన శక్తి శర్మ తన కెరీర్‌లో అత్యధిక భాగాన్ని భారత వైమానిక దళం(ఐఏఎఫ్) ఎడ్యుకేషన్ బ్రాంచిలలోనే గడిపారు. కొన్నేండ్లుగా ఆమె వివిధ శిక్షణా సంస్థలు, ఎయిర్ స్టేషన్లు, కమాండ్ హెడ్ క్వార్టర్స్, ఎయిర్ హెడ్ క్వార్టర్స్‌లో సేవలు అందించారు.

### శిరీషపై హత్యాచారాన్ని ఖండిస్తూ

# చర్లలో సీఐటీయూ ఆశా వర్కర్ల భారీ సంఘీభావ ర్యాలీ

**శిరీషకు న్యాయం చేయాలి నిందితులను కఠినంగా శిక్షించాలి**

**చర్ల : వాస్తవం**



శిరీషపై జరిగిన దారుణ హత్యాచార ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చర్ల మండల కేంద్రంలో సీఐటీయూ ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో మంగళవారం సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. కొయ్యూరు హాస్పిటల్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో సీఐటీయూ ఆశా వర్కర్లు, మహిళలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని"శిరీషకు న్యాయం చేయాలి""మహిళలకు రక్షణ కల్పించాలి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చర్ల సీపీఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు మాట్లాడుతూ, శిరీషపై జరిగిన ఘటన మనసును తీవ్రంగా కలచివేసిందని అన్నారు. నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుని, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం మరింత బాధ్యతతో వ్యవహరించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. ఐద్వా మండల కార్యదర్శి పోడుపుగంటి సమ్మక్క మాట్లాడుతూ, మహిళలపై హింస, లైంగిక దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని అన్నారు. శిరీష కుటుంబానికి అండగా ఉంటామని, న్యాయం జరిగే వరకు ప్రజా ఉద్యమాలు ఆపేది లేదని స్పష్టం చేశారు. రైతు సంఘం మండల కార్యదర్శి నల్ల గట్ల మూర్తి మాట్లాడుతూ,మహిళల భద్రత విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని, కుల, మతాలకు అతీతంగా ప్రజలందరూ మహిళలపై హింసకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో సీఐటీయూ నాయకురాలు ఆశా వర్కర్లు మడప సుజాత,పాయం చంద్రకళ,ఎర్రం ఉషారాణి, బొగ్గుల హైమావతి,ఇర్ప విజయరాణ,పాల్గొన్నారు.

### నంది మేడారంలో మండల స్థాయి

## ఎస్.జి.ఎఫ్. క్రీడా ఎంపిక పోటీలు ప్రారంభం



**వాస్తవం : ధర్మారం**

ధర్మారం మండలంలోని మండల స్థాయి ఎస్.జి.ఎఫ్. క్రీడా ఎంపిక పోటీలు మంగళవారంరోజున నంది మేడారం గ్రామంలోని గురుకుల బాలుర పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ( ఎంఈఓ )పి, ప్రభాకర్, ఉపసర్పంచ్ అరిగే రవి, గురుకులప్రిన్సిపాల్ విద్యాసాగర్,కార్యదర్శి మౌనిక,వార్డు సభ్యులు శ్రీనివాస్, లచ్చయ్య, మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్. మండల కన్వీనర్ సౌజన్య, మండలాణాలు శ్రీనివాస్, గౌతమ్, కొమురయ్య, కుమార్, రాజశేఖర్, పుష్పలత, సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ ఎంపిక పోటీలలో అండర్-17, అండర్-14 బాలుర విభాగాల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జోనల్ స్థాయి ఎస్.జి.ఎఫ్. పోటీలకు ఎంపిక చేయనున్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## గాజులరామారంలో నిర్వహించే కోటి దీపోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**వాస్తవం ఆర్ సీ : కుత్బుల్లాపూర్**





శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది 2026 కార్తీక మాసంలో నిర్వహించనున్న పవిత్ర కోటి దీపోత్సవ కార్యక్రమం పోస్టర్ ను ఘనంగా ఆవిష్కరించారు. శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఫౌండర్ అండ్ చైర్మన్ తిరునగరి నరేంద్ర ఆచార్యులు నందు స్వామి,ప్రెసిడెంట్ కజ్జపు అఖిలేశ్వర శాస్త్రి,ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏ.మోహనాచార్యులు, ట్రెజరర్ జీవనిగే రవితేజ శర్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివశ్రీ వీరేందర్ స్వామి, జాయింట్ సెక్రటరీ చాతం లలిత్ రాజ్ తో పాటు శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నక్షత్ర వనాలయం ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. గాజులరామారంలోని శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయంలో గ్రామపెద్దలు, ముఖ్య అతిథుల సమక్షంలో కోటి దీపోత్సవ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, కార్తీక మాసం సందర్భంగా నిర్వహించే కోటి దీపోత్సవం ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైన కార్యక్రమమని తెలిపారు. - కార్యక్రమ తేదీలు: 12-11-2026 నుంచి 20-11-2026 వరకులోకకళ్యాణం, ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలనే సంకల్పంతో ఈ పవిత్ర కార్యక్రమాన్ని ప్రతీ సంవత్సరం భక్తుల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ పవిత్ర కోటి దీపోత్సవ వేడుకలకు భక్తులు, గ్రామ ప్రజలు, ఆధ్యాత్మిక అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించారు.

### శ్రీ భీమేశ్వరస్వామిని దర్శించుకున్న

## ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని మంగళవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులురాంబాబు నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు భీమేశ్వర వసతి గృహం వద్దకు చేరుకున్న చైర్మన్‌కు పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆలయానికి చేరుకున్న కమిషన్ చైర్మన్, సభ్యులకు ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు వారికి వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ డిప్యూటీ ఈవో ప్రతాప నవీన్ కుమార్ వారికి స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ వీర ప్రసాద్, పిఆర్ ఒ పెరుక శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు రాజేందర్, నరేందర్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యంతో మైనార్టీలు వెనుకబాటు

**ఇందిరమ్మ పాలనలో ప్రతి వర్గానికీ సంక్షేమ ఫలాలు**

**మంత్రి శ్రీధర్‌బాబు**

**మేడిపల్లి : వాస్తవం**



గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే పేదలు, మైనార్టీ వర్గాలు అభివృద్ధికి దూరమయ్యాయని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలశాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ పాలన సాగిస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం కింద అర్హులైన మహిళా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్కాశ లబ్ధిదారులకు జనరేటర్ సామగ్రిని పంపిణీ చేశారు. మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ, నియోజకవర్గ అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ చెక్కులు, సామగ్రిని అందజేశారు. మంత్రి మాట్లాడుతూ మైనారిటీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ పథకం ఉద్దేశమన్నారు. స్వయం ఉపాధి ద్వారా వారి కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని చెప్పారు. గతంలో సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితమయ్యాయని,ప్రస్తుతం పారదర్శకంగా అర్హులను గుర్తించి నేరుగా లబ్ధి అందిస్తున్నామని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల అమలుతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. పేదరికం,వివక్షకు తావులేని తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అర్హులందరికీ పథకాలు చేరేలా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి,ఎమ్మెల్యే గాంధీ,కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్ ఒబేదుల్లా, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎం రాష్ట్రస్థాయి సమావేశంలో జవ్వాజి విమల




**వాస్తవం : సిరిసిల్ల**

హైదరాబాద్ లో సిపిఎం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల పాల్గొన్నారు విమల జిల్లాలోని వివిధ సమస్యల పైన రానున్న భవిష్యత్ కార్యాచరణ గురించి తీసుకునే కర్తవ్యంపై అన్ని జిల్లాల సిపిఎం నాయకులు కార్యదర్శులు పాల్గొని చర్చించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, జాన్ వెస్లీ రాష్ట్ర కమిటీ ముఖ్యులు, అన్ని జిల్లాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# మరణానంతరం నేత్రదానానికి ముందుకు రావాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్‌లను**

**ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

మరణానంతరం నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ఆగస్టు 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న 15 రోజుల అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ నేత్రదానంపై రూపొందించిన అవగాహన పోస్టర్ లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.... "కంటి దానం మహాదానం"అని,మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించే అవకాశం ఉంటుందని తెలిపారు. నేత్రదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులతో చర్చించి, మరణానంతరం నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నేత్రదానం ప్రాముఖ్యత, నేత్రదానానికి సంబంధించిన విధానాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.యువత,విద్యార్థులు,ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను నేత్రదాన ఉద్యమంలో భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు.నేత్రదానం చేయాలనుకునే వారు మరణించిన ఆరు గంటలలోపు సంబంధిత నేత్రదాన కేంద్రం ఫోన్ నెంబర్ 98495 45822 శ్రీనివాస్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. దీంతో వారు కంటి రెటిన సేకరించి ఐ బ్యాంక్‌కి పంపిస్తామని అధికారులు తెలిపారు.ఒకరి నేత్ర దానం ద్వారా ఇద్దరికి చూపు ప్రసాదించే అవకాశం ఉన్నందున, ప్రజలు ఈ మహత్తర కార్యక్రమానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ జి ఏంజెలా ఆల్ఫ్రెడ్, డీసీహెచ్ఎస్ డాక్టర్ సుభాషిణి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేందర్ బాబు, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అంధత్వ నియంత్రణ కార్యక్రమ అధికారి డాక్టర్ నయీమ్‌జహా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

**ప్రభుత్వం ఆదుకుని నష్టపరిహారం అందించాలని రైతు వేడుకోలు**



**వాస్తవం : మద్దూరు**

మద్దూరు,దూళ్మిట్ట మండలాల్లో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లో వంగిన విద్యుత్ స్తంభాలు, కిందికి వేలాడుతున్న తీగలు ప్రమాదకరంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన రైతు కుక్కల రవి తన వ్యవసాయ పొలం వద్ద పాడి గేదెను కట్టేసి ఇంటికి వెళ్లాడు. అయితే గేదె తాడు తెంపుకుని పక్కనే ఉన్న ప్రమాదకర విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైరును తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపాడు. పాడి గేదె మృతితో తనకు లక్షకు పైగా నష్టం వాటిల్లిందని రైతు రవి ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం స్పందించి తనను ఆదుకుని నష్టపరిహారం అందించాలని అన్నారు.గతంలో దూళ్మిట్ట మండలం తోర్నాల గ్రామంలోనూ విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి చెందిన ఘటన చోటుచేసుకుందని రైతులు గుర్తుచేశారు.ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే సరిచేసి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు విద్యుత్ అధికారులను కోరుతున్నారు.

# పెన్షన్ విద్రోహక దినం సందర్భంగా నిరసన

**వాస్తవం : కోనరావుపేట**





టిజిఈ జేఏసీ పిలుపుమేరకు టిఆర్ టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి సెప్టెంబరు 1ని పెన్షన్ విద్రోహక దినంగా పాటిస్తు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టి ఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 1 ని సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు "పెన్షన్ విద్రోహ దినం" గా పాటిస్తూ, పాఠశాల స్థాయిలో, మండల కేంద్రాల్లో, జిల్లా కేంద్రాల్లో ఉద్యోగ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీ లను ధరించి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం వ్యక్తం చేశారని అన్నారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు 30 నుండి 35 సంవత్సరాలు ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేసిన వ్యక్తులకు రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ లేకపోవడం చాలా బాధాకరం అన్నారు.కావున ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని గ్రహించి వెంటనే ఓ పి ఎస్ ను అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ టిఎఫ్ కోనరావుపేట మండల అధ్యక్షులు గాజెంగి విష్ణు, ప్రధానోపాధ్యాయులు ఆడెపు రాజేశం, ఉపాధ్యాయులు మహమ్మద్ రహీం,కోనేటి అంజయ్య,మేకల స్వరూప, దుబాపి మాధవి, ఆకుల కవిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన్ లాల్, ఉపాధ్యాయులు ఉత్తం విజయ్ కుమార్, సంజీవ్, రాము, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమరభేరికి సిద్ధమైన బిఆర్ఎస్



**వాస్తవం : రాజేంద్రనగర్**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపుమేరకు సమరభేరికి సిద్ధమవుతున్నట్లు మణికొండ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీతారాం ధూళిపాళ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతూ సెప్టెంబర్ 2 నుండి 8 వరకు నిరసన కార్యక్రమాలు చెప్పటనున్నట్లు సూచించారు. సెప్టెంబర్ 2న శంషాబాద్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద నిరసన కార్యక్రమం ఉంటుందన్నారు. మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్లో పరిష్కారం కాని ప్రజా సమస్యలపై చార్జిషీట్ విడుదల చేస్తామన్నారు. సెప్టెంబర్ 3న తాగునీటి సమస్యలపై, 22 ఏ పై నిరసన. సెప్టెంబర్ 4న భాషా కాలనీ, బాపు హిల్స్, శివాజీ నగర్ క్వార్టర్స్ వద్ద, ఐదున ఫీజు రియంబర్స్మెంట్ పై పోరాటం కొనసాగిస్తామన్నారు. ఆరవ తేదీన బిఆర్సి నుండి ఫ్రెండ్స్ కాలనీ వరకు మౌన ప్రదర్శన చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం ఏడవ తేదీన ప్రజావాణిలో ఫిర్యాదు, 8న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ కు దరఖాస్తు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణరావు, సుమన్ నలిని, భానుచందర్, అశ్వాక్ అలీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగుల నిరసన




**వాస్తవం : మద్నూర్**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని మంగళవారం రోజున సీపీఎస్ రద్దు చేసి,ఓపీఎస్ పునరుద్దరించాలనీ, పెండింగ్లో ఉన్న పీఆర్సీ,డీఏలను వెంటనే ఉద్యోగుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేస్తూ..మంగళవారం ఉద్యోగులు తహశీల్దార్ కార్యాయం ఎదుట ధర్నా చేపట్టారు.ప్రభుత్వం ఉద్యోగులకు ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు రవికుమార్ మాట్లాడుతూ.. సీపీఎస్ను రద్దుచేసి, ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత కల్పించే ఓపిఎస్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. 1వ పిఆర్సి ప్రకటనను వెంటనే అమలు చేయాలనీ, పెండింగ్ డీఏలను వడ్డీతో సహా చెల్లించాలని కోరారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మండలం నయాబ్ తహసిల్దార్లు,గిరిధర్ మురళీధర్, తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది బాలరాజ్, కావేరి, ప్రవీణ్, దశరథ్, జిపిఓలా మండల అధ్యక్షులు సత్యం,బాబు,మరియు మండల రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో వెలువడుతున్న అశేష పాఠకాదరణ ఉన్న
వాస్తవం జనోదయ
తెలుగు దినపత్రికలకు
విలేకర్లు కావలెను.
సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో
9618616110, 8074124190

# హక్కుల కోసం ప్రశ్నిస్తే విద్యార్థులపై లాఠీచార్జీలు

వాస్తవం : హుస్నాబాద్

హక్కుల కోసం ప్రశ్నిస్తున్న విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని, నిరసనలకు దిగితే లాఠీ చార్జీలు అక్రమ కేసులతో అణచి వేయాలని చూస్తుందని ఏబీవీపీ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్ ఆరోపించారు. ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం, ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ... పేద మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ లపై ఆధారపడి చదువుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్‌లు విడుదల చేయకపోవడంతో సుమారు రూ. 11 వేల కోట్ల బకాయిలు పేరుకు పోయాయని తెలిపారు. ప్రతి ఏడాదికి సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు చదువులకు దూరమై డ్రాప్ అవుట్ అవుతున్నారని, మరో 4.5 లక్షల మంది విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెండింగ్ బకాయిలు చెల్లించడంతోపాటు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి ప్రతినెల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, స్వయంగా విద్యాశాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తూ బకాయిలు విడుదల






చేయకపోవడం చేతకాని పాలనకు నిదర్శనం అన్నారు. కాబట్టి వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ జగన్, హుస్నాబాద్ నగర కార్యదర్శి రాజు, మిషన్ సాహసి కన్వీనర్ అశ్విని, రమ్య, శిరీష,వైష్ణవి, మీనా, స్పందన, గణేష్, సాయి, కిరణ్, రాజేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవభక్తుని పుష్పావతి
## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం 20వ వసంతం

**5000 మందికి పైగా మహిళలకు ఉచిత శిక్షణ**

**స్వయం ఉపాధిలో నిలదొక్కుకుంటున్న మహిళలు**



చర్ల : వాస్తవం

చర్ల మండల కేంద్రంలో స్థాపన – 2005లో ప్రారంభమైన దేవభక్తుని పుష్పావతి ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం విజయవంతంగా 20వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 5000 మందికి పైగా మహిళలు ఉచితంగా కుట్టు శిక్షణ పొంది, స్వయం ఉపాధి సాధించడం తమకెంతో గర్వంగా ఉందని నిర్వాహకురాలు డా॥ డి. ప్రతిభ ఎండి., రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం తెలిపారు. గత 19 సంవత్సరాలుగా పేద, మధ్యతరగతి మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇస్తూ వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడమే తమ లక్ష్యమని, రాబోయే రోజుల్లో కూడా ఇదే సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలు డా. ప్రతిభకి కృతజ్ఞతలు తెలిపారు.

# త్వరగా కాలువల భూసేకరణ పూర్తి చేయాలి

**అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం**

వాస్తవం : హుస్నాబాద్

గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 250 కోట్లు మంజూరు చేసిందని వాటిని సద్వినియోగంచేస్తూ త్వరగా కాలువల భూసేకరణ పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో సాయంత్రం నుండి రాత్రి వరకు జరిగిన సమీక్ష సమావేశంలో రెవెన్యూ,ఇరిగేషన్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి గౌరవెల్లి ప్రాజెక్టు మెయిన్ లెఫ్ట్ మరియు రైట్ కెనాల్స్ భూసేకరణ మరియు నిర్మాణంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... హుస్నాబాద్ ప్రాంత రైతుల చిరకాలవాంఛ,ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రూ. 250 కోట్లను విడుదల చేసిందని తెలిపారు. కాల్వల నిర్మాణానికి అవసరమైన భూమిని అందించడానికి ఇప్పటికే రైతులను రిక్వెస్ట్ చేయడం జరిగిందని,కాల్వల నిర్మాణానికి 559 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా ఇప్పటికే 416 ఎకరాల భూమికి అవార్డు పాస్ చేసినందున వెంటనే అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాల వారిగా సంబంధిత రైతులకు సెప్టెంబర్ 15వ తేదీలోగా నష్టపరిహారం చెక్కులను అందించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైతే అదనంగా సిబ్బందిని నియమించుకొని వేగంగా రైతులకు చెక్కులను అందించాలని అన్నారు. అదేవిధంగా మిగతా 143 ఎకరాల భూమి సేకరణను రానున్న 90 రోజుల్లోగా పూర్తి చేసి కాల్వల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా అక్కన్నపేట మండలంలోని చౌటపల్లి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ, కోహెడ మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ ప్రగతి, శాతవాహన యూనివర్సిటీ బ్లాక్ నిర్మాణం, హుస్నాబాద్ పట్టణంలో 250 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ ప్రగతి, హుస్నాబాద్ నుండి కొత్తపల్లి



వరకు నాలుగు వరుసల రోడ్ల నిర్మాణ ప్రగతి,న్యాక్ సెంటర్ భవన నిర్మాణ భూ సేకరణ, ఎల్లమ్మ చెరువు సుందరీ కరణ పనుల ప్రగతి, ఫారెస్ట్ అర్బన్ డెవలప్మెంట్ పార్క్, వనమహోత్సవం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించి త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి,జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్,జిల్లా అటవిశాఖ అధికారి పద్మజారాణి, కరీంనగర్ ఇరిగేషన్ సీఈ సత్యనారాయణ రెడ్డి,హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, హుస్నాబాద్,అక్కన్నపేట,కోహెడ తహసిల్దార్లు,ఇరిగేషన్,ఆర్ అండ్ బి,మున్సిపల్,ఫారెస్ట్,పరిశ్రమల శాఖ,అధికారులుపాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్‌లో 100% ఓటర్ల నమోదు లక్ష్యంగా బిఎల్‌ఎలు కృషి చేయాలి

**మంత్రి దామోదర్ పిలుపు**

వాస్తవం : అందోల్

ఓటర్ల నమోదుకు 100% లక్ష్యంగా బిఎల్ఎలు పనిచేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా పిలుపునిచ్చారు. అందోల్ నియోజకవర్గం లోని ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై సంగారెడ్డి లోని తన నివాసంలో బిఎల్ఏ లతో జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి,రాయికోడ్,అందోల్,పుల్కల్, చౌటకూర్, రేగోడ్, రాయికోడ్,వట్పల్లి,అల్లదుర్గ్,మండలాల బిఎల్ఎలు,వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. సార్ ప్రక్రియ రెండవ దశ పై బిఎల్ఏ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహనను మంత్రి దామోదర్ రాజనర్సింహ కల్పించారు. బిఎల్ఏ లకు సార్ విజయవంతం చేయడంపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. డిజిటలైజ్ కానీ ఓటర్ల కు వచ్చిన నోటీసులు లకు అవసరమైన ధృవ పత్రాలను బిఎల్ఓ లకు అందించేందుకు ఓటర్ల కు బి ఎల్ ఎ లు పూర్తి సహకారాన్ని అందించాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో బి ఎల్ ఏ లు ఎంతో కష్టపడి విజయవంతం చేస్తున్నారన్నారు .మంత్రి దామోదర్ రాజనర్సింహ. కాంగ్రెస్ పార్టీ బూత లెవెల్ ఏజెంట్స్ బూతుల వారిగా డిజిటలైజ్ కాని, నోటీసులు అందుకున్న ఓటర్లు వివరాలు వెంటనే సేకరించి ఓటర్ నమోదుకు అవసరమైన ధ్రువపత్రాలను బి ఎల్ ఓలకు అందించటం లో ఓటర్ లకు పూర్తి సహకారం అందించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా బి ఎల్ ఎ లు సహకారం అందించాలన్నారు. అందుకు, బిఎల్ఏ లు కృషి చేయాలన్నారు. నోటీస్ వచ్చిన ఓటర్ల తో సమన్వయ చేసుకొని గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలను బిఎల్ఓ లకు అందించి డిజిటలైజ్ కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్ ప్రక్రియను అందోల్ నియోజకవర్గం లో 100 శాతం డిజిటలైజ్ చేయడం పై బూత్ లెవెల్ ఏజెంట్లు కృషి చేయాలన్నారు. ఓటర్ల ఎన్యూమరేషన్ ఫార్మ్స్ ను బూత లెవెల్ అధికారుల (బిఎల్ఓ) లకు సకాలంలో అందించాలన్నారు. సర్ ప్రక్రియ విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయి లో కృషి చేస్తున్న బి ఎల్ ఎ లను మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచినీటి చేతిపంపు చుట్టూ మురుగు నీరు,చెత్త చెదారం

**దుర్వాసనతో మహిళల అవస్థలు**

**కంపు కొడుతున్న పట్టించుకోని గ్రామ సర్పంచ్**

**వాస్తవం : మద్దూరు**

మండలంలోని ధర్మారం గ్రామంలో ప్రజలకు మంచినీటిని అందించే ఏకైక చేతిపంపు చుట్టూ అపరిశుభ్రత నెలకొనడం తో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేతి పంపు పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో మంచినీటి కోసం చేతిపంపు వద్దకు వచ్చే మహిళలు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయిన సమయంలో ఈ చేతిపంపే గ్రామ ప్రజలకు ప్రధాన ఆధారంగా ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. అలాంటి ముఖ్యమైన మంచినీటి వనరు పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో గ్రామపంచాయతీ అధికారులు, సర్పంచ్ నిర్లక్ష్యం వహిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చేతిపంపు నుంచి నీటిని తీసుకునే సమయంలో పరిసరాల్లో నిలిచిన మురుగునీరు, చెత్త కారణంగా దుర్వాసన రావడంతో పాటు దోమలు, ఈగలు వ్యాప్తి చెందుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. అపరిశుభ్రమైన వాతావరణం వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతిపంపు వద్ద నీరు నిల్వ ఉండకుండా వెంటనే అండర్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే చేతిపంపు చుట్టూ పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.మిషన్ భగీరథ నీటి సరఫరా అందుబాటులో లేని సమయంలో గ్రామ ప్రజల దాహార్తిని తీర్చే ఈ చేతిపంపును నిర్లక్ష్యం చేయకుండా అధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. చేతిపంపు పరిసరాలను పరిశుభ్రంగా మార్చి, మురుగునీరు నిల్వ కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



# శ్రీ బద్ది పోచమ్మ ఆలయాల్లో భక్తుల రద్దీ

**ఘనంగా బోనాల మొక్కులు**



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ బద్ది పోచమ్మ దేవాలయంలో మంగళవారం రద్దీ నెలకొంది.భక్తులు భక్తిశ్రద్ధలతో బోనంతో పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు.పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళా భక్తులు అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.ఒడిబియ్యం,చీర-సారె,బెల్లం సాకలు,పట్నాలు వేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.క్యూలైన్లు, తాగునీరు, ప్రసాద వితరణ వంటి ఏర్పాట్లను ఆలయ ఏఈవో నాగుల మహేష్ స్వయంగా పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు వెంకటలక్ష్మి,ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 'మేకల మండి' నేత ముడుపుల దందా

**కమర్షియల్ షెడ్ల నిర్మాణాలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగి అభయం**

**బోడుప్పల్ సర్కిల్ పరిధిలో యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన**

**అనుమతులొకటి, నిర్మాణాలు మరొకటి**

**ఆమ్యామ్యాలు పుచ్చుకుని బోడుప్పల్ సర్కిల్ అధికారులను మేనేజ్ చేస్తున్న బడా నేత**

**డిప్యూటీ కమిషనర్‌కు వాట్సాప్‌లో వివరణ కోరినా మౌనమే సమాధానం**

**మేడిపల్లి : వాస్తవం**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్,బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్‌లో నిర్మాణ నిబంధనలను కాలరాస్తూ సాగుతున్న అక్రమ కమర్షియల్ నిర్మాణాల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది.మేకల మండికి చెందిన ఒక కీలక నాయకుడు నిర్మాణదారుడి వద్ద నుంచి భారీ మొత్తంలో ఆమ్యామ్యాలు పుచ్చుకుని,బోడుప్పల్ సర్కిల్ అధికారులను తన గుప్పెట్లో పెట్టుకుని ఈ అక్రమ సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అనుమతులొకటి... నిర్మాణాలు మరొకటి!చెంగిచెర్ల డివిజన్ పరిధిలో ప్లాన్ అనుమతులు ఒక రకంగా తీసుకుని,క్షేత్రస్థాయిలో మాత్రం నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా భారీ కమర్షియల్ సెంటర్ల (షెడ్ల) నిర్మాణాలు చేపడుతున్నారు.సరిహద్దు ఖాళీలు (సెట్‌బ్యాక్‌లు), బిల్డింగ్ రూల్స్ పూర్తిగా పక్కనబెట్టేసి యథేచ్ఛగా నిర్మాణాలు జరుపుతున్నా బోడుప్పల్ సర్కిల్ అధికారులు పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు మండిపడుతున్నారు.'మండి' నేత భరోసా... ముడుపుల మాయ!ఈ అక్రమ నిర్మాణాల వెనుక మేకల మండికి చెందిన సదరు నాయకుడు కీలక పాత్ర పోషిస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది."బోడుప్పల్ సర్కిల్ మున్సిపల్ అధికారుల నుంచి మీకు ఎలాంటి ఇబ్బంది రాకుండా మేము చూసుకుంటాం..ఏ నోటీసు వచ్చినా తొక్కిపెడతాం"అంటూ నిర్మాణదారుడికి భరోసా ఇచ్చి, దాని కోసం భారీ మొత్తంలో ముడుపులు స్వీకరించినట్లు సమాచారం.ఆ డబ్బుతోనే అధికారులను మేనేజ్ చేస్తూ,అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా చక్రం తిప్పుతున్నాడనే విమర్శలు తీవ్రంగా వినవస్తున్నాయి.డిప్యూటీ కమిషనర్ మౌనం... సందేహాలకు బలం!చెంగిచెర్ల డివిజన్‌లోని ఈ అక్రమ కమర్షియల్ నిర్మాణాలపై అనుమతులు ఉన్నాయా? లేక చర్యలు తీసుకుంటారా? అని బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాట్సాప్ ద్వారా సమాచారం అందించి అధికారిక వివరణ కోరగా,నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం,మౌనం వహించడం పలు సందేహాలకు బలాన్ని చేకూరుస్తోంది.సామాన్యుడు చిన్న ఇల్లు కడితే వెంటనే ప్రత్యక్షమయ్యే బోడుప్పల్ సర్కిల్ అధికారులు,మేకల మండి నేత భరోసాతో సాగుతున్న ఈ భారీ అక్రమ కమర్షియల్ సెంటర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు స్పందించి,చెంగిచెర్లలోని అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి,నిర్మాణదారుడితో పాటు అతనికి అండగా నిలిచిన సదరు నేతపై,సహకరిస్తున్న బోడుప్పల్ సర్కిల్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## బోడుప్పల్‌లో ఘనంగా

# ఉద్యమ నాయకుడు తాల్క శత్రుఘ్న జన్మదిన వేడుకలు

**శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సిద్ధు**

**ప్రజా సమస్యల పరిష్కారానికి, ఉద్యమానికి శత్రుఘ్న చేసిన సేవలు అభినందనీయం**

**బోడుప్పల్ : వాస్తవం**

తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని,ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉద్యమ నాయకుడు తాల్క శత్రుఘ్న జన్మదిన వేడుకలు బోడుప్పల్‌లో మంగళవారం నాడు అత్యంత ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టు తెలంగాణ సిద్ధు,పాత్రికేయ మిత్రులు,శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వేడుకల్లో భాగంగా పాత్రికేయ మిత్రులు తాల్క శత్రుఘ్నను పూలమాలలు,శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. ఉద్యమ కాలం నుండి నేటి వరకు ప్రజల పక్షాన నిలుస్తూ శత్రుఘ్న అందిస్తున్న సేవలు కొనియాడదగినవని పేర్కొన్నారు.నిరంతరం ప్రజల్లో ఉంటూ సామాజిక శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న ఆయనకు భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు,సుఖసం తోషాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రింట్, మీడియా జర్నలిస్టులు,పాల్గొన్నారు.



# కొత్త రకం మోసాలతో జాగ్రత్త

**సీఐ సీతయ్య**



**వాస్తవం : రాజేంద్రనగర్**

రోజురోజుకు పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా వెలుగులోకి వస్తున్న సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్త వహించాలని అత్తాపూర్ సిఐ ఎ.సీతయ్య తెలిపారు. సోమవారం అత్తాపూర్ సర్కిల్ లోని జాయ్ హాస్పిటల్, జర్మన్టెన్ హాస్పిటల్లో సైబర్ నేరాలపై సీఐ ఆధ్వర్యంలో డిఐ రాజనాయక్, పోలీసు సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...ముఖ్యంగా సైబర్ నేరాలు ఏపీకే ఫైల్స్, ఓటిపి, క్రెడిట్ కార్డ్, వాట్సాప్ డిజిటల్ అరెస్ట్, మాల్వేర్, ఇన్వెస్ట్మెంట్, పార్ట్ టైం జాబ్ లకు సంబంధించిన అంశాలపై ఎక్కువగా జరుగుతాయని అన్నారు. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా ఆర్థికంగానే కాకుండా మానసికంగా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని సిబ్బందికి సూచించారు. కాబట్టి అప్రమత్తత, అవగాహన, మనం తీసుకునే జాగ్రత్తలతోనే సైబర్ నేరాల నుండి తప్పించుకోవచ్చు అని అన్నారు. హాస్పిటల్ కు చెందిన డాక్టర్లు, సిబ్బంది, పేషెంట్లకు ఆయన పలు సూచనలు చేశారు.

### చర్ల మండలంలో అభివృద్ధి పనులను పరిశీలించిన

# జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి

చర్ల : వాస్తవం

జిల్లా జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి మంగళవారం చర్ల మండలంలో పర్యటించారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముందుగా ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న డ్రెయిన్ ఎండ్ సోక్ పిట్ పనులను, అనంతరం సత్యనారాయణపురం గ్రామంలో చేపడుతున్న ఫామ్ పాండ్ పనులను పరిశీలించారు. పనులను నిర్దేశిత ప్రమాణాలతో నాణ్యతగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు .అనంతరం చర్ల గ్రామపంచాయతీ రైతు వేదికలో విబి – జి రామ్ జీ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జలసిరి, వీజీపీపీ ప్లానింగ్, ఎస్సీ ఈ పి సర్వే, విబి –జీ రామ్ జీ లేబర్ మొబైలిజషన్ వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు ప్రాధాన్యత ఇవ్వాలని, జలసిరి, ఫామ్ పాండ్లు, సోక్ పిట్లు వంటి నీటి సంరక్షణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.వీజీపీపీ కింద గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రజలకు ఉపయోగకరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేర్చాలని, సీప్ సర్వేను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. వీ బీ –జీ రామ్ జీ






పనులకు అవసరమైన కూలీలను సమీకరించేందుకు కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో నాణ్యతతో సాధించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. కొత్తగూడెం జీపీ తుర్రం రవి కుమార్, ఎంపీడీఓ ఈదయ్య, ఎంపీఓ మూర్తి, ఏపీఓ సాంబశివరావు, కార్యదర్శులు శోభారాణి, హర్షిణి, టీఏ బాలరాజు, ఎఫ్ఏ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహారం .. విద్యార్థులకు మణిహారం

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**వాస్తవం : రాజేంద్రనగర్**

విద్యార్థుల శారీరక మానసిక ఎదుగుదల తోపాటు చదువులో రాణించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహార పథకం విద్యార్థుల పట్ల మణిహారం అని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని గణేష్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన మండల ఎంఈఓ శంకర్ రాథోడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. మాధవి తో కలిసి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద విద్యార్థులు ఉదయం పూట ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, మరోవైపు మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తూ ప్రభుత్వం ముందుకువెళ్తుందన్నారు. ఉదయం తీసుకునే అల్పాహారం విద్యార్థులకు చదువుపై శ్రద్ధను పెంపొందించేందుకు దోహదపడుతుందని చెప్పారు. అల్పాహారంలో భాగంగా విద్యార్థులకు ఇడ్లీ, బోండా, ఉతప్ప, పాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అక్షయపాత్ర ఫౌండేషన్ యాజమాన్యం, మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రసమయిని విమర్శించే స్థాయి మీది కాదు

### డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధం

### విమర్శలు మాని మండలాన్ని అభివృద్ధి చేసి చూపండి

**వాస్తవం : బెజ్జంకి**

మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విమర్శించే స్థాయి యూత్ కాంగ్రెస్ కు లేదని టీఆర్ఎస్ యువజన కార్యనిర్వాహక అధ్యక్షులు ఘనపురం తిరుపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బెజ్జంకి మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానకొండూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, డ్రగ్స్ టెస్ట్ లకు మేము సిద్ధం అని,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,షాడో ఎమ్మెల్యే మురళీధర్ రెడ్డి లకు డ్రగ్స్ అలవాట్లు ఉన్నాయని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూత వేటు దూరంలోని మహాత్మా నగర్ లో డ్రగ్స్,గంజాయి దొరికాయని స్పష్టం చేశారు. అయిన చర్యలు శూన్యం అని,మండల ప్రజలు ఇథనల్ ఫ్యాక్టరీ వల్ల అనేక ఇబ్బందులు ఎదురుకొంటు



న్నారని, పశువులు, చేపలు సైతం మృతి చెందాయని, నీళ్లు కలుషితం అవుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఇథనాల్ యాజమాన్యం నుండి కాంగ్రెస్ నాయకులు ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టారని, ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసారని,పశు,వృక్ష, జంతువులు మరణించిన చలనం లేని కాంగ్రెస్ నాయకులు రసమయిని విమర్శించుతే ఖాబార్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రామంచ పర్శరాములు,మాషం బాబు,కల్లూరి అజయ్ యాదవ్,మాంకాళి నగేష్, లింగాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### పల్స్ ఫార్మాస్యూటికల్స్ అధినేత

### కాట్రగడ్డ వేంకట రాంబాబుకి

# డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఘన సన్మానం



**వాస్తవం : శేర్లింగంపల్లి ప్రతినిధి**

పల్స్ ఫార్మాస్యూటికల్స్ అధినేత కాట్రగడ్డ వేంకట రాంబాబుకి శుభాకాంక్షలు తెలిపిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్. నోటి ద్వారా తీసుకునే విటమిన్ డి 3 మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు ఉపయోగపడే నానో–క్యారియర్ సాంకేతికత ఆధారిత ఎన్ ట్రాఫ్ట్ విటమిన్ డి 3 ఔషధానికి తాజాగా డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డి సి జి ఐ) ఆమోద ముద్ర వేసిన సందర్భంగా పల్స్ ఫార్మాస్యూటికల్స్ కంపెని అధినేత కాట్రగడ్డ వెంకట రాంబాబు ని మాదాపూర్ లోని వారి కార్యాలయంలో కలిసి వారికి సాంప్రదాయ శాలువా తో సత్కరించి వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్. అకుంఠిత దీక్షతో ఎంతో కృషి చేసి ఎంతో మందికి స్ఫూర్తిని నింపిన కాట్రగడ్డ వెంకట రాంబాబు ఇలాంటి ఎన్నో విజయాలను అందుకోవాలని, మరెంతో మందికి స్ఫూర్తి గా నిలవాలని డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆకాంక్షించారు .

### జోడు బోనాలు

# సమర్పించిన జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్

### ఏ.సురేష్,వారి సిబ్బంది

**వాస్తవం : జూబ్లీహిల్స్**

శ్రావణమాసం బోనాలు తెలంగాణ సంస్కృతి భక్తి ప్రవక్తులకు ప్రతీక. జగన్మాత చల్లని దీవెనలతో ప్రతి ఇంటఆయురారోగ్యాలు సుఖశాంతులు అష్టైశ్వర్యాల తో కలిగి ఉండాలని అమ్మవారిని కోరుకుంటారు. అంటువ్యాధులు దుష్టశక్తుల నుండి కాపాడాలని వేడుకుంటూ అమ్మవారికి వేప నీళ్లు పాలు లేదా కల్లుతో శాఖ పోస్తారు. అటువంటి శ్రావణ మాస బోనాల పండుగను జూబ్లీహిల్స్ నియోజకవర్గం జిహెచ్ఎంసి ఆఫీస్ ఆవరణలో 2016 నాడు మొదలుపెట్టిన బోనాల పండుగ వేడుకల లో భాగంగా జిహెచ్ఎంసి ఆవరణలో మంగళవారం డిప్యూటీ కమిషనర్ ఏ.సురేష్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి సిబ్బంది సమక్షంలో ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీర్వచనాలు ఇచ్చే పెద్దబోడు సాయి(ఎల్ ఎన్ నగర్)చేత డిప్యూటీ కమిషనర్ ఎ .సురేష్ తో పాటు మహిళలు అందరూ కలిసి కుంకుమ,పసుపు, గుమ్మడికాయలు,



కొబ్బరికాయలు నిమ్మకాయలు, పట్టుచీర సమర్పించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు.జిహెచ్ఎంసి మహిళా సిబ్బంది బోనాలు ఎత్తుకొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. సిబ్బంది అందరూ జై బోలో పోచమ్మ తల్లికి, దుర్గా మాత కి అంటూ భక్తి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం కనుల పండుగ సాగింది.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ళ ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం:: 9618616110

వాస్తవం



# ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలి

**మానవీయ కోణంలో సేవలు అందించాలి**
**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల**



ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల అభ్యున్నతికి అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్‌తో కలిసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పథకాల అమలు, సంక్షేమం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న పథకాలు, సంక్షేమం, అట్రాసిటీ కేసుల పరిష్కారం గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాలు అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంఖ్య, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం, కులాంతర వివాహాల ఆర్థిక చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, జాబ్ కార్డు కలిగిఉన్న ఎస్సీ, ఎస్టీలకు కల్పిస్తున్న పని వివరాలను అధికారుల ద్వారా సమీక్షించారు. ఇప్ప టివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు ఛార్జ్ షీట్ దాఖలు వివరాలు తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద నమోదయిన కేసుల దర్యాప్తు త్వరితగతిన, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాధితులకు నష్ట పరిహారం అందేవిధంగా చూడాలని వివరించారు. ప్రతినెలా చివరి వారంలో మండలాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ సమావేశాల్లో పాల్గొని, ప్రజల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు, చ ట్టాల గురించి అవగాహన కల్పించాలని వివరించారు. ప్రజలకు మానవీయ కోణంలో సేవలు అందించాలని సూచించారు.



ఖచ్చితంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఏవైనా అభివృద్ధికి సంబంధించి నిధులు పెండింగ్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి విడుదల అయ్యేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల అభ్యున్నతితో పాటు, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా మరింత కృషి చేయాలని తెలిపారు. ఆయా శాఖల అధికారులు అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో లోని పారిశుధ్య కార్మికులకు ఎస్ బీ ఐ బ్యాంక్ ఖాతాలు తీయించాలని, దీంతో కార్మికులకు భీమా సౌకర్యం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డిఆర్ఓ జయశ్రీ, వేములవాడ ఆర్ డి ఓ కెఎస్ బి కుమారి, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి సంగీత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు నెరవేరిన రామగిరి ఆర్ఎంపీ, పీఎంపీల కల



**భవన నిర్మాణానికి నిధుల మంజూరు**
**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌లకు కృతజ్ఞతలు**

**వాస్తవం : రామగిరి**

ఎన్నో ఏళ్లుగా రామగిరి మండల ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదురుచూస్తున్న భవన నిర్మాణ కల ఎట్టకేలకు సాకారమైంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో పాటు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ కృషితో భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.భవన నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో రామగిరి ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్‌లోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌ను ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ భవన నిర్మాణ కలను సాకారం చేసేందుకు చొరవ చూపిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, నిధుల మంజూరులో సహ కరించిన తొట్ల తిరుపతి యాదవ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్, రామ గిరి ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ అధ్యక్షులు బొద్దుల జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి గండి పైడయ్య, క్యాషియర్ సందీప్‌తో పాటు రామగిరి మండల ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధిష్ఠానం పిలుపుతో ఢిల్లీకి కొండా సురేఖ

**సంప్రదింపులు ప్రారంభించిన కేసీ వేణుగోపాల్**
**మొదట సీఎం రేవంత్‌తో గంటపాటు చర్చలు**
**నేడు మీనాక్షి, మహేశ్‌లతో భేటీ**

**న్యూఢిల్లీ , సెప్టెంబరు 1 :** కొండా సురేఖతో మంత్రిపదవికి రాజీనామా చేయించడానికే కాంగ్రెస్ అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. పార్టీలో ఆమె భవిష్యత్తుకు భరోసా ఇచ్చి రాజీనామా చేయించాలన్న ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు చెబుతున్నారు. అయితే అధిష్ఠానం రాజీనామాను ప్రతిపాదిస్తే దానికి కొండా సురేఖ అంగీకరిస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. అంగీకరించని పక్షంలో ఆమెను మంత్రి వర్గం నుంచి తప్పించడమే పార్టీకి, ప్రభుత్వానికి ఉన్న ఏకైక మార్గమని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అమెరికా పర్యటన నుంచి తిరిగి వచ్చిన కేసీ వేణుగోపాల్ పార్టీ తెలంగాణ వ్యవహారాలపై దృష్టి పెట్టారు. మంగళవారం ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డితో ఆయన గంటకు పైగా చర్చలు జరిపారు. ఈ భేటీలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ చర్యలు, రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు తదితరాలపై సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయాలను ఆయన నమోదు చేసుకున్నట్లు చెబుతున్నారు. కాంగ్రెస్ లైన్ దాటి వ్యవహరిస్తున్న నేతలపై చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వానికి, పార్టీకి నష్టం జరుగుతుందని ముఖ్యమంత్రి నివేదించినట్లు సమాచారం. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు కొండా సురేఖతోపాటు మరికొందరి వ్యవహార శైలికి సంబంధించిన నివేదికలు, మంత్రుల శాఖల వారీ పనితీరు రిపోర్టును ముఖ్యమంత్రి అధిష్ఠానానికి అందజేసినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. కాగా, సురేఖ అంశంలో అధిష్ఠానం తీసుకోబోయే నిర్ణయానికి తాను కట్టుబటి ఉంటానని కేసీ వేణుగోపాల్‌తో రేవంత్ రెడ్డి తెలిపినట్లు సమాచారం. నేటి (బుధవారం) మధ్యాహ్నం ఆయన పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌లతో భేటీ కానున్నారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ చర్యలతో పాటుగా ఇతర అంశాలపైనా వారి అభిప్రాయాలను కేసీ వేణుగోపాల్ తీసుకోనున్నారు. అలాగే ఢిల్లీలో వైఎస్ఆర్ అవార్డు ప్రదానం కార్యక్రమంలో పాల్గొనేందుకు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబులు నేడు ఉదయం ఢిల్లీకి వస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోనూ కేసీ వేణుగోపాల్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేసీ వేణుగోపాల్ సంప్రదింపుల ప్రక్రియ పూర్తయితే గానీ కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై అధిష్ఠానం ఏం నిర్ణయం తీసుకుంటుందన్నది స్పష్టతవస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.అధిష్ఠానం పిలుపు మేరకు మంత్రి కొండా సురేఖా మంగళవారం ఢిల్లీకి వచ్చారు. ఢిల్లీలో ఆమె కేసీ వేణుగోపాల్‌తో పాటుగా అధిష్ఠానం పెద్దలనూ కలవనున్నట్లు చెబుతున్నారు. కేసీ వేణుగోపాల్ సంప్రదింపుల అనంతరం రాజీనామా చేయించాలన్న నిర్ణయాకి వస్తే భవిష్యత్తు గురించి పార్టీ పెద్దలతో భరోసా ఇప్పించేందుకే ఢిల్లీకి పిలిపించినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఈ ప్రక్రియను ముగించేందుకే అధిష్ఠానం సంప్రదింపులను చేపట్టిందని చెబుతున్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సహా పార్టీ ముఖ్య నాయకులంతా ఢిల్లీకి చేరుకోవడంతో కొండా సురేఖపై చర్యలు తీసుకోవడంలో భాగంగా మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణనూ చేపట్టవచ్చునన్న ప్రచారం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో నడుస్తోంది. దీంతో ఆశావహులు ఢిల్లీకి పెద్ద ఎత్తున క్యూ కట్టారు. అధిష్ఠానం పెద్దల వద్ద తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే కొండా సురేఖ అంశాన్ని, పునర్ వ్యవస్థీకరణను అధిష్ఠానం వేర్వేరుగా చూస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నెల 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఉన్న నేపథ్యంలో పునర్ వ్యవస్థీకరణను ఇప్పుడే చేపడుతుందా? లేదా అన్నది స్పష్టత లేదు.కాగా, పార్లమెంట్ కమిటీ సమావేశం నిమిత్తం ఢిల్లీ వచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గేతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాబోయే మంత్రివర్గ విస్తరణలో తనకు అవకాశం కల్పించాలని స్పీకర్ ఈ సందర్భంగా కోరినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి మంగళవారం ఢిల్లీ వచ్చారు. బుధవారం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో స్వామినాథన్ ఫౌండేషన్ నిర్వహించే వైఎస్ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొనేందుకే పలువురు మంత్రులు వస్తున్నారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా తన నివేదికను అందజేశానని, ఇక అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అని ఎంపీ మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో హైకమాండ్ నిర్ణయానికి ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని అన్నారు. మంగళవారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. తన దృష్టికి వచ్చిన పలు అంశాలపై సమగ్రంగా పరిశీలించి ఇప్పటికే నివేదిక ఇచ్చానని, పార్టీ అంతర్గత నివేదికలోని సున్నితమైన అంశాలను బహిరంగంగా మీడియా ముందుకు వెల్లడించలేనని తెలిపారు.

## మల్లాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో 46 మంది విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ



**గంగాధర, వాస్తవం , సెప్టెంబర్01:**
గంగాధరమండలంలోని మల్లాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 46 మంది విద్యార్థులకు మంగళవారం స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొలెపాక కవిత--మల్లేష్ హాజరై విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కవిత మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతంగా ఎదగాలని, ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రామ పాలకవర్గం తరఫున సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఉద్యోగుల నిరసన

**ఆరు డీఏలు, పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలి**



**గంగాధర,వాస్తవం**
గంగాధర మండలంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన ఆరు డీఏలు, పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో తహశీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.గత ప్రభుత్వ హయాంలో ఒక పీఆర్సీని కోల్పో యామని, ప్రస్తుత ప్రభుత్వంలో ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీని వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగులకు రావాల్సిన అన్ని బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే భవిష్యత్‌లో సామూహిక సెలవులు, పెన్‌డౌన్ సమ్మె చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ఉద్యోగులు హెచ్చరించారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బండి రమేష్ బాబు ,సంతోష్ కుమార్ ,రాజు కుమార్, తిరుపతి ,మల్లేషం చరణ్,నవీన్, మహేష్,మమత. సుధారాణి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమాలకు పోలీస్ కమిషనర్‌కు వినతిపత్రం



**వాస్తవం , హనుమకొండ సెప్టెంబర్ 01:**

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్య పాలనకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న బీ ఆర్ ఎస్ సమరభేరి కార్యక్రమాల్లో భాగంగా, స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో చేపట్టనున్న వివిధ నిరసన కార్యక్రమాలకు సంబంధించి పోలీస్ శాఖకు వినతిపత్రం అందజేశారు.తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ ముఖ్య నాయకులు హనుమకొండలోని పోలీస్ కమిషనరేట్‌లో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతని కలిసి వినతిపత్రం సమర్పించారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో నిర్వహించనున్న ధర్నాలు, రైతు సదస్సులు, మహిళా సదస్సులు, యువతతో నిరసన కార్యక్రమాలు, గ్రామాల్లో ప్రజా సమస్యలపై ఆందోళనలు, వినతిపత్రాల సమర్పణ తదితర కార్యక్రమాలను శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించేందుకు అవసరమైన పోలీస్ సహకారం, బందోబస్తు కల్పించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీల అమలులో వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని బీ ఆర్ ఎస్ ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Editor : MANASANI KRISHNA REDDY